హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 9-5-2025 సమయం 13.20 గంటలు

ముఖ్యాంశాలు

1. రక్షణ, భద్రతా దళాల మోహరింపులకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారాలు , రియల్ టైం రిపోర్టింగ్ చేయొద్దని కేంద్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు , డిజిటల్ చానళ్లకు , వ్యక్తులకు హెచ్చరిక జారీ చేసింది..

2. రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ గా నియుక్తులైన G చంద్రశేఖర్ రెడ్డి ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు.

3. విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిన 38 మంది జర్నలిస్టు కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ రోజు ఆర్థిక సాయం, పింఛన్లను అందజేశారు.

4. హైదరాబాద్ లో రేపు జరిగే మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది.

5. రాష్ట్రంలో రాబో యే రెండు రోజుల్లో పలు జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**DEFENCE MEDIA ADVISORY:**

రక్షణ సైనిక చర్యలు , భద్రతా దళాల మోహరింపు లకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారాలు రియల్ టైం రిపోర్టింగ్ జరపరాదని కేంద్ర ప్రభుత్వం మీడియా ఛానళ్ళు డిజిటల్ ఛానళ్ళు వ్యక్తులకు హెచ్చరిక చేసింది. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అంతకు ముందు జారీ చేసిన సూచనను ఉటంకిస్తూ రక్షణ మంత్రిత్వ శాఖ అటువంటి సున్నితమైన సమాచారం బహిరంగం చేయడం వల్ల సైనిక చర్య సమర్థత దెబ్బతిని ప్రాణాలకు ముప్పు వాటిల్లవచ్చునని హెచ్చరించింది గతంలో కార్గిల్ యుద్ధం ముంబై ఉగ్రవాద దాడులు కందహార్ హైజాకింగ్ సమయాల్లో తొందరపడి రిపోర్టింగ్ చేయడం వల్ల అసత్యపు వార్తలు ప్రచారం కావడం వల్ల జరిగే నష్టం

రుజువైందని మంత్రిత్వ శాఖ పేర్కొంది కేబుల్ టెలివిజన్ నెట్వర్క్ సవరణ నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా నిర్దేశించిన సమయంలో అధికారులు ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి అందించే అధికారిక సమాచారాన్ని మాత్రమే వార్తల్లో ప్రసారం చేయాలని మంత్రిత్వ శాఖ హెచ్చరించింది.

**NSD**

**సమాచార కమిషన్:**

రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ గా నియుక్తులైన G చంద్రశేఖర్ రెడ్డి ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయన చేత ప్రమాణం చేయించారు.

(Soundbyte- చంద్రశేఖర్ రెడ్డి)

బాధ్యతలు చేపట్టాక మూడేళ్ళ వరకు లేదా 65 ఏళ్ళు వయసు వచ్చే వరకు చంద్రశేఖర్ రెడ్డి పదవిలో కొనసాగుతారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి K రామకృష్ణ రావు , పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

----MSL

**జర్నలిస్టులు:**

రాష్ట్రంలో విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిన 38 మంది జర్నలిస్టు కుటుంబాలకు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ రోజు ఆర్థిక సాయం , పింఛన్లను అందజేశారు. హైదరాబాద్ లోని మీడియా అకాడమీ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ... ప్రమాదాలు, అనారోగ్యం బారిన పడిన మరో ఎనిమిది మందికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వృత్తి విలువలకు కట్టుబడి ఉన్న జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారని , జర్నలిస్టు సమాజానికి ప్రభుత్వ

అండదండలుంటాయని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి బకాయిలను త్వరలో విడుదల చేయనున్నట్లు మంత్రి చెప్పారు.

(బైట్ పొంగులేటి)

అంతకు ముందు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురామ రెడ్డి మాట్లాడుతూ సమాచారాన్ని సకాలంలో అందించటంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మీడియా అకాడమీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి , సమాచార కమిషనర్ T వినయ్ కృష్ణ రెడ్డి కూడా ఈ సందర్భంగా ప్రసంగించారు. కొద్ది రోజుల కిందట మరణించిన 40 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయం చెక్కులు అందజేసిన సంగతి తెలిసిందే.

(MSL)

**ర్యాలీ-సీఎం**

ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలుస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా రాష్ట్ర ప్రభుత్వం నిన్న రాత్రి హైదరాబాద్ లో చేపట్టిన ర్యాలీలో పోలీసులు, ప్రజలు, ప్రముఖ మాజీ సైనికులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఇతర మంత్రులు , ప్రజా ప్రతినిధులు , ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన వారి చిత్రపటాలకు నివాళులర్పించి నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారత సైన్యానికి దేశ ప్రజలందరూ అండగా ఉన్నారని చెప్పారు.

(డెస్క్)

**అందాల పోటీలు**

మిస్ వరల్డ్  పోటీలు హైదరాబాద్ లో రేపు జరిగే ప్రారంభ వేడుకతో మొదలవుతాయి. ఈ వేడుకకు  రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో జరిగే పోటీల కోసం ఇప్పటికే ప్రపంచంలోని 109 దేశాల నుంచి పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారు. మరికొందరు ఈరోజు నగరానికి చేరుకుంటారు. ఈ నెల 31 వరకు ఈ ప్రపంచ స్థాయి పోటీ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో నగరం మొత్తం ప్రత్యేక శోభను సంతరించుకుంది. అంతర్జాతీయ విమానాశ్రయం సహా ప్రధాన ప్రాంతాలు దీపాల వెలుగులతో అలంకరించారు. పోటీదారులు నిన్న రిహార్సల్స్‌లో పాల్గొన్నారు. నేడు కూడా రిహార్సల్స్ కొనసాగుతున్నాయి. పోటీదారులు రాష్ట్రంలోని చారిత్రక,పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారని, రొమ్ము క్యాన్సర్, ఇతర అంశాలపై అవగాహన పెంచే లక్ష్యంతో ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ఖ్యాతిని మెరుగుపర్చడానికి ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. 'తెలంగాణ, జరూర్ అన ' అనే నినాదంతో ప్రభుత్వం అంతర్జాతీయంగా ప్రచారం చేస్తోంది.

(ఎన్ ఎస్ డీ)

**కామారెడ్డి-జవాను అంత్యక్రియలు**

కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలిన ఘటనలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పాల్వంచకి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ మరణించారు. ఈ రోజు ఉదయం శ్రీధర్ స్వగ్రామం పాల్వంచలో ప్రభుత్వం లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై  నివాళులు అర్పించారు.

(PTC – కామారెడ్డి)

**కామరెడ్డి-అవార్డు**

2024-25 సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా అత్యధిక మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చిన జిల్లాగా కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా DRDA అధికారి సురేందర్ తెలిపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిన్న నిర్వహించిన 2025-26 సంవత్సర బ్యాంక్ లింకేజీ వార్షిక ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి సీతక్క , సెర్ప్ CEO చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలితో పాటు జిల్లా అధికార జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

(PTC - కామారెడ్డి)

**కిసాన్ సమ్మాన్-సిరిసిల్ల బైట్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా పంట పెట్టుబడుల కోసం ప్రతి సంవత్సరం 6 వేల రూపాయల ఆర్థిక సహాయం తన బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామానికి చెందిన రైతు, లబ్ధిదారుడు కరెడ్ల రమేష్ రెడ్డి చెప్పారు.

(పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**వాతావరణం**

రాష్ట్రంలో రాబోయో రెండు రోజుల్లో పలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రోజు రేపు , జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో కొన్నిచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)

**జమ్మికుంట-ఆస్తి పన్ను**

2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్లలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పురపాలక సంఘం రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా 5 శాతం రాయితీతో కూడిన ఆస్తి పన్నులలో వసూలులో కూడా ప్రథమ స్థానంలో నిలిచింది. దాంతో పురపాలక శాఖ రాష్ట్ర డైరెక్టర్ శ్రీదేవి 3 రూపాయల కోట్ల ప్రోత్సాహక నిధులకు సంబంధించి ప్రొసిడింగ్స్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయాజ్ ఆకాశవాణి తో మాట్లాడుతూ తమ సిబ్బంది చేసిన కృషి పట్టణ ప్రజల సహకారం తో ఈ ఘనత సాధించినట్లు తెలిపారు.

(పిటిసి, కరీంనగర్)

**నిర్మల్-లోక్ అదాలత్**

నిర్మల్ జిల్లాలో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కోసం జూన్ 9 నుంచి 14 వరకు ప్రత్యేక లోకల్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎస్ శ్రీవాణి తెలిపారు. జిల్లాలోని నిర్మల్ , ఖానాపూర్, బైంసా న్యాయస్థానాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

(పిటిసి నిర్మల్ జిల్లా)

**హన్మకొండ-జూ పార్క్ అభివృద్ధి పనులు**

వరంగల్ జిల్లా హనుమకొండ హంటర్ రోడ్డులోని కాకతీయ జూపార్క్ లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్టు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కోటి రూపాయల ప్రత్యేక నిధులతో అంతర్గత రోడ్లు , బాక్స్ బ్రెయిన్

నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.     వర్షాకాలం నాటికి నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

(వరంగల్ జిల్లా పిటిసి)

నల్లగొండ - బ్యాంక్ లింకేజీ అవార్డు

2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజీలో కేటాయించిన లక్ష్య సాధనలో  ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి ఉత్తమ పనితీరు అవార్డును అందుకున్నారు.  హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్    , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా ఈ ఆవార్డును స్వీకరించారు.

(పిటిసి నల్లగొండ జిల్లా)

**ఆసిఫాబాద్ – ఎస్పీ**

ఆసిఫాబాద్ ను గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల నివారణ పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కుటుంబంలో ఎవరైనా మత్తుకు బానిసులయ్యారని అనిపిస్తే, వారి వివరాలను 87126 70551 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. బాధితులకు డి-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాల నుంచి బయటపడేలా సహాయం చేస్తామని తెలిపారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**వరంగల్ -పోలీసులకు డీజీపీ నివాళులు**

తెలంగాణ –చత్తీస్ గఢ్ సరిహద్దు  అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మ్యాక్స్ పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి చెందారు. మృతి చెందిన వారిని గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్ సందీప్  ,   పవన్ కళ్యాణ్  ,   ఆర్ఎస్ఐ రణధీర్ గా గ్రేహౌండ్స్ బలగాలు ధృవీకరించారు.. మృతి చెందిన పోలీసులకు వరంగల్ కమిషనరేట్  హెడ్ క్వార్టర్ లో మంత్రి సీతక్క,    పలువురు ఎమ్మెల్యేలు , రాష్ట్ర డిజిపి జితేందర్  , గ్రేహౌండ్స్ డిజి స్టీఫెన్ రవీంద్ర నివాళులర్పించారు.

(వరంగల్ జిల్లా పీటీసీ)